జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న డీసీపీ రాజేశ్‌చంద్ర

438 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు జిల్లాకే గర్వకారణం

● డీసీపీ రాజేశ్‌చంద్ర

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : జిల్లా నుంచి 438 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం జిల్లాకే గర్వకారణమని డీసీపీ రాజేశ్‌చంద్ర అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లాకు చెందిన 438 మంది ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడానికి వెళ్తున్న బస్సులను భువనగిరి జూనియర్ కళాశాల ఆవరణలో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

యజ్ఞంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ చండీకేశ్వర్

ఘనంగా శివ పంచాయతన యజ్ఞం

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 14 : పట్టణ కేంద్రంలో మార్కండేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో శివ పంచాయతన యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సీతారామచంద్ర స్వామి పూజ, హనుమాన్ అభిషేకం, సహస్ర దీపారాధన, సీతారామచంద్ర స్వామివారి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, ఆలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజారమేశ్, ధర్మకర్తలు పాలాది యాదగిరి, బాలరత్నం, మంగళపల్లి రమేశ్, సీత కృష్ణ, భువనగిరి యాదగిరి, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, గుండు బాలనర్సింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వరుడి శోభాయాత్ర

రాజాపేట, ఫిబ్రవరి 14 : మండలంలోని రేణికుంట శివారులో రేయిన్‌బో రియల్టర్స్ నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ధి వెంకటేశ్వరస్వామి ఆలయ పూర్ణప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రేణికుంట, బేగంపేట గ్రామాల్లో స్వామివారి విగ్రహంతోపాటు మూల విరాట్‌ల శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రకు మహిళలు పెద్దఎత్తున మంగళహారుతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు భద్రీనాథ్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి, రాఘవేంద్ర, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

శోభాయాత్ర నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు

క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య

సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం

● మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

చౌటుప్పల్, ఫిబ్రవరి14 : సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదపడుతాయని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి పరిధిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో బూర లక్ష్మయ్య-రాజమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్-2 పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, దూడల భిక్షంగౌడ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఉష్కాగుల నాగరాజుగౌడ్, మునగాల రాజశేఖర్‌రెడ్డి, దిండు భాస్కర్‌గౌడ్, వరగంటి భానుప్రకాశ్, మహేశ్ పాల్గొన్నారు.

లక్ష్యంతో చదివితే ఉన్నత స్థాయికి చేరవచ్చు

● కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : లక్ష్యంతో చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరవచ్చని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. బుధవారం పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పాఠశాల, ఇంటర్మీడియట్ వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ వికాసం, ప్రేరణ తరగతుల్లో భాగంగా కలెక్టర్ మాట్లాడారు. చదువుపై శ్రద్ధ చూపాలని, తల్లి దండ్రులు కష్టపడి చదివిస్తున్నందున వారి కలలను నెరవేర్చాలన్నారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలపై మోజుతో విలువైన సమయాన్ని కోల్పోతున్నారని, తమ భవిష్యత్‌ఉ అవసరం మేరకే సామాజిక అంశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇంఫాక్ట్ సంస్థ వ్యవస్థాపకుడు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు గంపా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. బాల్య దశ నుంచే విద్యార్థులు జ్ఞాపక శక్తిని పెంపొందించుకుంటూ చదివిన విషయాలను గుర్తుంచుకోవాలని సూచించారు. మంచిని దగ్గర చేసుకుంటూ చెడును దూరం ఉంచాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీఈఓ నారాయణరెడ్డి, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రమణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జైపాల్‌రెడ్డి, కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రంగరాజన్, పోరెడ్డి రంగయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

కలెక్టర్‌ను కలిసిన అధికారులు

భువనగిరి కలెక్టరేట్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారులు ఇటీవల బదిలీ కాగా వారి స్థానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులు కలెక్టర్ హనుమంతు కె.జెండగే, అదనపు కలెక్టర్ వీరారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జడ్పీ సీఈఓ శోభారాణి, డిప్యూటీ సీఈఓ విష్ణువర్ధన్‌రెడ్డి, సీపీఓ వెంకటేశ్వర్లు, మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కృష్ణన్ ఉన్నారు.

ఎంపీడీఓల బాధ్యతల స్వీకరణ

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఫిబ్రవరి 14 : జిల్లాలో పలువురు నూతన ఎంపీడీఓలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాజాపేట ఎంపీడీఓగా నాగవేణి, ఆలేరు ఎంపీడీఓగా సత్యాఆంజనేయ ప్రసాద్, భూదాన్‌పోచంపల్లి-రాపర్తి భాస్కర్, బీబీనగర్-శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మలరామారం-రాజుత్రివిక్రమ్ , తుర్కపల్లి-ఝాన్సీలక్ష్మీబాయి, గుండాల-దేవిక, వలిగొండ-జితేందర్‌రెడ్డి, మోటకొండూర్-ఇందిర, సంస్థాన్‌నారాయణపురం-ప్రమోద్‌కుమార్, రామన్నపేట-యాకూబ్‌నాయక్, అడ్డగూడరు ఎంపీడీఓగా శంకరయ్య బాధ్యతలు స్వీకరించారు. వీరికి ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

18న యూటీఎఫ్ సమావేశం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 18న జరుగనున్న యూటీఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో సమావేశ ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు స్వామి, రమేశ్, సోమయ్య, నర్సయ్య, శ్రీను, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజికల్ డైరెక్టర్‌గా చైతన్య ఎంపిక

నాగారం, ఫిబ్రవరి 14 : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన గురుకుల పరీక్ష ఫలితాల్లో నాగారం మండలం కేంద్రానికి చెందిన తొడుసు చైతన్య ఫిజికల్ డైరెక్టర్‌గా ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయకులు చైతన్యను బుధవారం ఘనంగా సన్మానించి అభినందించారు. నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుండ్ల దశరథ, నరేశ్, అనంతుల వెంకటయ్య, చిప్పలపల్లి అంజయ్య, చంద్రశేఖర్, బైరబోయిన మహేశ్, బుచ్చిబాబు, కన్నెబోయిన కొమురయ్య పాల్గొన్నారు.

హోమంలో పాల్గొన్న భక్తులు

గాయత్రి మందిర వార్షికోత్సవం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : పట్టణంలోని ఆండాల్‌నగర్‌లో గల త్రిశక్తి మహా గాయత్రి మందిరం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. వసంత పంచమి పర్వదినం పురస్కరించుకొని ఉదయం 7 గంటల నుంచి మూలమూర్తులకు నిజాభిషేకం, అలంకరణ, కలశస్థాపన, దేవతా హవనం నిర్వహించారు. అనంతరం గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, శ్యాంసుందర్‌రావు, భాస్కర్‌రావు, సంపత్‌కుమార్, జయలక్ష్మి, సత్యనారాయణ, శ్యాంమోహన్‌రావు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుడిగా నరేశ్

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి14 : మండలంలోని టి.రేపాకకు చెందిన మేడి నరేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల ఉపాధ్యాయుల ఫలితాల్లో జిల్లా నుంచి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాడు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉపాధ్యాయుడిగా ఎంపికైన నరేశ్‌ను గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

తాసీల్దార్‌గా శ్రీకాంత్‌రెడ్డి..

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 14 : భూదాన్‌పోచంపల్లి తాసీల్దార్‌గా బేగంపేట శ్రీకాంత్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను మునుగోడు నుంచి భూదాన్ పోచంపల్లికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ వీరాబాయి హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు.

యాదగిరిగుట్ట ఏసీపీగా రమేశ్‌కుమార్

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి14 : యాదగిరిగుట్ట ఏసీపీగా రమేశ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సైబరాబాద్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీగా విధులు నిర్వర్తించిన ఆయన యాదగిరిగుట్టకు బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన శివరామిరెడ్డి నల్లగొండకు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ రమేశ్ కుమార్, బదిలీపై వెళ్లిన శివరామిరెడ్డికి యాదగిరిగుట్ట పట్టణ సీఐ రమేశ్, రూరల్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

రమేశ్‌కుమార్

భువనగిరి ఏసీపీగా రవికిరణ్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : భువనగిరి ఏసీపీగా రవికిరణ్‌రెడ్డిని నియమిస్తూ డీజీపీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏసీపీగా పనిచేసిన సాయిరెడ్డి వెంకట్‌రెడ్డిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా రామాంజులరెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా పి.రామాంజులరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న నాగిరెడ్డిని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేసి ఆయన స్థానంలో సూర్యాపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రామాంజులరెడ్డిని నియమించింది.

పోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా వీరారెడ్డి

భూధాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 14 : భూదాన్‌పోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా కె.వీరారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను హుజూర్‌నగర్ నుంచి భూదాన్‌పోచంపల్లికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన కోమటిరెడ్డి నరసింహారెడ్డి సర్జరీ నిమిత్తం సెలవులో ఉన్నాడు.

వీరారెడ్డి

బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు దరఖాస్తులు

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలెబుల్ స్కీం కింద 2024-25 సంవత్సరానికి 1వ తరగతి(డే స్కాలర్), 5వ తరగతి(రెసిడెన్షియల్)నందు ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ప్రవేశం కోసం అర్హత కలిగిన పాఠశాలలను ఎంపిక చేసేందుకు ఆసక్తి కలిగిన ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి కలిగిన యాజమాన్యాలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు నిబంధనలకు లోబడి ఈ నెల 20లోగా దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. పూర్తరి వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

మహిళ అదృశ్యం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : బాలుడితో కలిసి మహిళ అదృశ్యమైన సంఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు.. భువనగిరి మండలం బస్వాపురానికి చెందిన ఉడుత చంద్రకళ తన కుమారుడితో కలిసి సిద్దిపేట జిల్లా మునిగడప మండలం మాందాపురంలోని తన అక్క ఇంటికి వెళ్లేందుకు మంగళవారం ఉదయం 11గంటలకు గ్రామంలో ఆటో ఎక్కి భువనగిరిలో దిగింది. ఈ క్రమంలో చంద్రకళ అక్క బస్వాపురానికి చెందిన బంధువులకు ఫోన్ చేసి తన చెల్లి చంద్రకళ ఫోన్ కలవడం లేదని చెప్పగా మంగళవారం ఉదయమే ఇంటి నుంచి వెళ్లిందని బంధువులు తెలిపారు. కాగా, బుధవారం కుటుంబ సభ్యులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

మార్చి 4 నుంచి లింగ బసవేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

బీబీనగర్, ఫిబ్రవరి 14 : మండలంలోని పడమటిసోమారంలో మార్చి 4 నుంచి లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. బుధవారం ఆలయ పూజారులు దేవాదాయ శాఖ అధికారి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అగ్నిగుండాల కోసం వృక్ష పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బసవయ్య, మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్, ఆలయ మాజీ చైర్మన్లు శ్రీనివాస్‌రావు, వీరారెడ్డి, రామ్‌కొండల్, నాయకులు అంజయ్య, ప్రదీప్, యాదిరెడ్డి, బీర్బల్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళనకు రూ.వెయ్యి కోట్లు సంతోషకరం

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి, ప్రక్షాళనకు బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించడం సంతోషకరమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. భువనగిరి ప్రాంతంలో మూసీ కాలుష్య జలాలతో రైతులు అనారోగ్యం బారిన పడుతున్నారని, పంట దిగుబడులు తగ్గడంతోపాటుగా మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని, భూగర్భజలాలు పూర్తిగా కలుషితమైతున్నందున ప్రక్షాళన కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించడం గొప్ప విషయమన్నారు. అలాగే నియోజకవర్గాలకు నిధుల కేటాయింపుల్లో సమాన ప్రతిపత్తి కల్పించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆరు గ్యారెంటీలను అంచెలంచెలుగా అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు కొంత సమయం పడుతుందని, ఆలస్యమైనా పథకాల అమలు పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. సమావేశాల్లో భాగంగా తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

అడ్డగూడూరు, ఫిబ్రవరి 14 : సహకార సంఘాలను బలోపేతం చేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంకులో బుధవారం 2022, 2023, 2024 సంవత్సరాల్లో జరిగిన లావాదేవీలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ అమరేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్ష చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

బొమ్మలరామారం పీహెచ్‌సీలో మందుల నిల్వలను పరిశీలిస్తున్న వంశీకృష్ణ

పల్స్ పోలియో నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

● జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి వంశీకృష్ణ

బొమ్మలరామారం, ఫిబ్రవరి14 : మార్చి 3న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలను పరిశీలించారు. పల్స్‌పోలియో విజయవంతానికి వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రవణ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులను గుర్తించాలి

● ఎంపీడీఓ నిరంజన్‌వలి

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి14 : గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించాలని ఎంపీడీఓ నిరంజన్‌వలి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల పరిశుభ్రత కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామాలు పరిశుభ్రంగా మారాయన్నారు. గ్రామాల్లో గుర్తించిన పనుల వివరాలను నేడు జరుగనున్న గ్రామసభల్లో తెలుపాలన్నారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నిరంజన్‌వలి

భూదాన్‌పోచంపల్లి : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రేపటి సమ్మెను జయప్రదం చేయండి

● ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 14 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని తాపీ సంఘం భవన ఆవరణలో సమ్మె వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటికీ హామీని అమలు చేయలేదని పేర్కొన్నారు. బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మిక వర్గానికి సామాజిక భద్రత చట్టాన్ని తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోడల్ల భూషణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్‌బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం పోచంపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెరుకు నరసింహ, కొండమడుగు బాలయ్య, చేరాల నర్సింహ, మిర్యాల కృష్ణమూర్తి, వడ్డేపల్లి యాదగిరి, దుబ్బాక శంకరయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. బుధవారం మోత్కూరులో ఆయన మాట్లాడుతూ.. సంపన్నులకు కొమ్ము కాస్తున్న మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మికులు బంద్‌లో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్, వెంకన్న, యాదగిరి, నారాయణ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు పిల్లి శంకర్, సామల శోభన్‌బాబు, పగిళ్ల మోహన్‌రెడ్డి, పాపగళ్ల శంకరయ్య, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

చౌటుప్పల్ : అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు

తుర్కపల్లి, ఫిబ్రవరి14 : మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సరస్వతీదేవికి పూజలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్‌తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరి సిటీ : భువనగిరిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించడమే పాఠశాల ధ్యేయమని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సరస్వతి విద్యా మందిర్, శాంతినికేతన్ స్కూల్, ఉషోదయ విద్యాలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. సరస్వతీదేవి జన్మదినం పురస్కరించుకొని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే గత సంవత్సరం పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన వర్షిణికి కలెక్టర్ ఇచ్చిన మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, ప్రిన్సిపాల్ విశ్వనాథం, అకడమిక్ మేనేజర్ వంగూరి స్వాతి, భాను, పాషా, బద్రి, నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో బుధవారం 150 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అంతకుముందు సరస్వతి విగ్రహానికి పూజలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావు, టీచర్లు శివరాణి, శ్రీవాణి, మంజుల, జ్యోతి, కొండమ్మ, స్వరూప, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆర్థిక సాయం

వలిగొండ, ఫిబ్రవరి14 : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పబ్బు అయిలయ్య ఇటీవల మృతి చెందాడు. బుధవారం గ్రామానికి చెందిన డైమండ్ యూత్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.35 వేల ఆర్థిక సాయం అందజేశారు. మహేశ్, నిఖిల్, బాలకృష్ణ, మత్స్యగిరి, ఉపేందర్, రవీందర్, నరేశ్, మహేశ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన లారీ డ్రైవర్ మూల నరేందర్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం పట్టణ లారీ అండ్ డీసీఎం ఓనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నరేందర్ తండ్రి మృతదేహానికి నివాళి అర్పించారు. అనంతరం నరేందర్‌ను పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మునీరుద్దీన్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, సహాయ కార్యదర్శి శ్రీనివాసచారి, ఖయ్యూం, సలీంపాషా, ప్రదీప్ కుమార్, అలీమొద్దీన్, గౌస్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నీర్నేముల గ్రామానికి చెందిన నోముల లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం జాంబవ మహా సేన నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.13,200 ఆర్థిక సాయం అందజేశారు. యాదగిరి, ప్రవీణ్, శంకర్, సుదర్శన్, వంశీ, రవి, లింగస్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.